శ్రీరస్తు

కస్తూరి రంగ రంగ

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

కస్తూరి రంగ రంగ

01. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

- - - - - - -

02. కంసుణ్ణి సంహరింప, సద్గురుడు అవతారమెత్తెనపుడు,
దేవకీ గర్భముననూ, కృష్ణావతారమై జన్మించెనూ!

- - - - - - -

03. ఏడురాత్రులు చేరిచీ, ఒక రాత్రి ఏకరాత్రిగా చేసెనూ,
ఆదివారము పూటనూ, అష్టమీ దినమందు జన్మించెనూ!

- - - - - - -

04. తలతోను జన్మమైతే, తనకు బహు మోసంబు వచ్చుననుచూ,
ఎదురు కాళ్ళను బుట్టెనూ,
ఏడుగురు దాదులను జంపె నపుడూ!

- - - - - - -

05. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

- - - - - - -

06. నెత్తురుతో ఉండి అపుడూ, ఆ బాల కావుకావున ఏడ్చెనూ,
నన్నేల ఎత్తుకొనవే, ఓ తల్లి దేవకీ వందనంబు
ఒళ్ళెల్ల హీనంబుతో, ఈరీతి నున్నాను కన్నతండ్రీ,
నిన్నెట్లు ఎత్తుకొందూ, నీవొక్క నిమిషంబు తాళరన్నా!

- - - - - - -

07. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!
- - - - - - -

08. గంగనూ ప్రార్థించెనూ, జలనిధుల గంగ తానుప్పొంగెనూ,
గంగనదిలో నప్పుడూ, దేవకి జలకంబులాడెనపుడూ!
ఇకనైన ఎత్తుకొనవే, నాతల్లి దేవకీ వందనంబు,
కాని బాలుని వలేనూ, నన్నిట్లు ఎడబాసి ఉండదగునా?

- - - - - - -

09. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

- - - - - - -

10. నీపుణ్యమాయె కొడకా, ఇంకొక్క నిమిషంబు తాళమనుచూ,
కామధేనువు నప్పుడూ, దేవకి కడగి ప్రార్థించగాను!
పాలవర్షము కురిసెనూ, అప్పుడా బాలుపై చల్లగానూ,
తడి వస్త్రములు విడిచెనూ, దేవకి పొడి వస్త్రములు కట్టెనూ!
- - - - - - -

11. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

- - - - - - -

12. పొత్తిళ్ళమీద నపుడూ, బాలుండు చక్కగా పవళించెనూ,
తన రెండు హస్తములతో, దేవకి తనయుణ్ని ఎత్తుకొనెనూ!

అద్దాలపై వేసుక, ఆ బాల నందచందము జూచెనూ,
వసుదేవ పుత్రుడమ్మా, ఈ బిడ్డ వైకుంఠ వాసుడమ్మా!

\- - - - - - -

13\. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

14\. నవనీత చోరుడమ్మా, ఈ బిడ్డ నందగోపాలుడమ్మా!
సితపత్ర నేత్రుడమ్మా, ఈ బిడ్డ శ్రీరామచంద్రుడమ్మా!
శిరమున చింతామణి, నా తండ్రి నాలుకకు నక్షత్రము,
పండ్లనూ వరుసవేది, భుజమున శంఖు చక్రములు గలవూ!

\- - - - - - -

15\. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

16\. వీపున వింజామరం, నా తండ్రి బొడ్డున పారిజాతం,
అరికాళ్ళ పద్మములనూ, అన్నియు అమరేను కన్నతండ్రీ!
నీరూపు, నీచక్కనా, ఆబ్రహ్మ ఎన్నాళ్ళు వ్రాసె తండ్రీ,
అన్నెకారి కడుపునా, ఓ అయ్య ఏల జన్మిస్తివయ్యా!

\- - - - - - -

17\. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

18. మాయన్న కంసరాజు, ఇప్పుడు వచ్చువేళాయెరన్నా,
నిన్ను నే నెత్తుకొని, ఏత్రోవ నే పోదుర కన్నతండ్రీ!
ఆ చక్కదనము చూచి, దేవకి శోకింపసాగె నపుడూ,
తల్లి శోకము మాన్పగ, మాధవుడు తంత్ర మొక్కటి చేసెను!

\- - - - - -

19. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - -

20. పెద్ద బొబ్బలు పెట్టుచూ, మాధవుడు గట్టిగా ఏడ్వసాగె,
శోకంబు చాలించియూ, దేవకి బాలుణ్ణి ఎత్తుకొనెను
నాయన్న ఊరుకోరా, నాతండ్రి గోపాల పవళించరా,
అల్లడుగో బూచివాడు, నాతండ్రి వస్తాడు పవళించరా!

\- - - - - -

21. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - -

22. బూచులను మర్దించనూ, నళినాక్షి బుద్ధిమంతుడను అమ్మా,
బూచేమి జేసునమ్మా, నా తల్లి జోగి నన్నెరుగునమ్మా!
నీ పుణ్యమాయె కొడకా, నీవొక్క నిమిషంబు తాళుమనుచూ,
అల్లడుగో జోగివాడు, నాతండ్రి వస్తాడు పవళించరా!

\- - - - - -

23. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - -

24. జోగి మందుల సంచులూ, ఏవేళ నాచంక నుండగానూ,
జోగేమి చేసునమ్మా, నాతల్లి జోగి నన్నెరుగునమ్మా!
నీపుణ్యమాయె కొడకా, నీవొక్క నిమిషంబు తాళుమనుచూ,
అల్లదుగో పామువచ్చె, నాతండ్రి గోపాల పవళించరా!

\- - - - - -

25. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - -

26. పాముల్ల రాజె అయినా, శేషుండు పాన్పుపై యుండగానూ,
పామేమి జేసునమ్మా?, నళినాక్షి భయము నీకేలనమ్మా!
నీలమేఘపుఛాయలు, నీమేను నీలాల హారములనూ,
సద్గురుడు వ్రాసెనాడు, నాతండ్రి నీరూపు, నీచక్కనా!

\- - - - - -

27. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - -

28. నిన్ను నేనెత్తుకోనీ, ఏత్రోవ పోదురా? కన్నతండ్రీ!
నాకేమి భయములేదే, నాతల్లి నాకేమి కొదువలేదే!

మా మామ కంసకుండు, ఈవేళ నన్ను చంపగవచ్చినా,
మా మామ నాచేతనూ, మరణమై పోయేటి నిజము సుమ్మా!

- - - - - - -

29. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

- - - - - - -

30. వచ్చు వేళాయెననుచూ, నాతల్లి వసుదేవ పిలువనంపు,
గోపెమ్మ బిడ్డ నిపుడు, శ్రీఘ్రముగ తెచ్చి నీవుంచవమ్మా!
అంతలో వసుదేవుడు, బాలుణ్ణి తలమీద ఎత్తుకొనెను,
రేపల్లె వాడలోను, గోపెమ్మ ఇంటనూ వచ్చెనపుడూ!

- - - - - - -

31. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

- - - - - - -

32. గోపెమ్మ పుత్రి నపుడు, వసుదేవు భుజముపై నెక్కించుకు,
అతి త్వరితముగ వచ్చెనూ, దేవకిహస్తములనుంచె నపుడూ!
దేవకికి తనయుడపుడు, పుట్టెనని కంసునకు కబురాయెనూ!
ఝల్లుమని గుండె లదర,
కంసుండు పీఠంబు దుమెకె నపుడూ!

- - - - - - -

33. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

34.జాతకంబులు చూచెను, గండంబు తగిలెనని కంసుకుండు,
చంద్రాయుధము దూసుక, శీఘ్రముగ దేవకీ వద్ద కొచ్చే!
తెమ్మని సుతునడిగెను, దేవకి అన్నది అన్నతోను,
మగవాడు కాదురన్నా, ఈపిల్ల ఆడపిల్ల నమ్మరా!

\- - - - - - -

35.కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

36. ఉపవాసములు నోములు, నోచి ఈపుత్రికను గంటినన్నా,
పుత్రి దానము చేయరా, నాయన్న! పుణ్యవంతుడవురన్నా!
దేవాది దేవులైన, బ్రహ్మ రుద్రాదులకు పూజజేసి,
పూజఫలముల చేతను, వారి కృపవల్ల పుత్రికను గంటి!

\- - - - - - -

37. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

38. నీ పుణ్యమాయె రన్నా! నీవు పుత్రికను దయచేయుమన్నా,
నిర్దయాత్మకుడవగుచు, నీవిట్లు చేయుట తగదురన్నా!
ప్రేమతో చెల్లెలపుడు అన్నను చేబట్టి బ్రతిమాలెను,
గంగాది నదులయందు, పుత్రదానము చేయమని వేడెనూ!

\- - - - - - -

39. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - -

40. కాదు కాదని కంసుడు, దేవకి పుత్రికను అడిగె నపుడు,
అడ్డాలపై బాలను, పుచ్చుకొని ఎగరేసి నరకబోయె!
అంబరమునకు ఎగురగ, వేయనపుడా బాల కంసుజూచి,
నన్నేల జంపెదవురా?, నీయబ్బ రేపల్లె వాడలోను!

\- - - - - -

41. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - -

42. పెరుగుతున్నాడు వినరా! కృష్ణావతారమై జన్మించెనూ,
నిజముగాదోచెనపుడు, కంసుడు ఏతెంచి పవళించెనూ!
రేపల్లె వాడలోను, పెరుగుచున్నాడని దిగులొందెను!
నీయబ్బ, నీతాతరా, కంసుడా! కృష్ణుండు పుట్టెననుచూ!

\- - - - - -

43. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - -

44. చల్లమ్ము వారలైనా, ఆ కబురు చక్కగా చెప్పుగాను!
పూతకికి కబురాయెను, అప్పుడా పూతకి చనుదెంచెను

\- - - - - -

45. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

46. శృంగారముగ పూతకి, స్తనములకు విషధార పూసుకొనెను,
రేపల్లె వాడలందు, కృష్ణుడు తిరుగుచున్న చోటకు
చనుదెంచి విషపు పాలు, ఇవ్వగా సమకట్టి ఇవ్వగాను,
బాలురతో బంతులాడ, కృష్ణుని బాలరందరు కొట్టగా!

\- - - - - - -

47. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

48. కావుకావున ఏడ్చుచు, పరుగెత్తి వీధి నడుమను నిలచెనూ!
ప్రేమ కృష్ణణ్ణి జూచి పూతకి ప్రియముతో బుజ్జగించి!
నాయన్న ఊరుకోరా! నాతండ్రి పాలు ఇచ్చెదను రారా!
మూడు గుక్కలు తీర్చుగా, పూతకి భూమిపై కొరగిపడగా!

\- - - - - - -

49. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

50. గోపెమ్మ జూచి అపుడు, బంగారు గిన్నెలో బువ్వపెట్టి,
ప్రొద్దున్న ఉగ్గుపోసి, కృష్ణణ్ణి ఒడిలోను పండవేసె!

అంతలో కంస హితుడు, బండి రూపెదురుగా వచ్చి నిలిచే!
పాదములు పిడుగులవలే, అంతలో దడదడా విసిరె నపుడూ!

\- - - - - - -

51. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

52. వృషభమై వచ్చి నిలువ, ఒక్క లఘువున చంపివేసె నపుడు,
చల్లమ్ము వారలైనా, ఈ కబురు చల్లగా చెప్పి రపుడు!
రేపల్లె వాడలోను, ఉన్నట్టి గోపికలు గుంపుగూడి,
మా ఇళ్ళ కొచ్చునమ్మా, కృష్ణుడు మము రవ్వ చేసునమ్మా!

\- - - - - - -

53. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

54. తాళలేమమ్మ మేము, నీ సుతుడు తాలిమితో ఉండడమ్మా,
ఇకనైన బుద్ధి చెప్పి, ఇంటిలో పదిలమ్ము సేయుమమ్మా!
అనుచును గట్టిగాను, మనమంత గోపెమ్మ కడకు బోయి,
చెప్పుదా మనుచు వారు, గోపెమ్మ చెంత కేగగ నప్పుడు!

\- - - - - - -

55. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

56. గోపాల కృష్ణ డపుడు, అచటనే పాలు త్రాగుచు నుండెను,
ఇది ఏమి ఆశ్చర్యమే?, ఓ చెలియ ఇది ఏమి చోద్యమమ్మా!
కనుపాపలను దీసునే, కృష్ణుడు దొంగతనములు చేసునే!
ఇకనేమి చేసునోను, మనము బులబాటమున వస్తిమమ్మా!

\- - - - - - -

57. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

58. అమ్మ నే నెరుగ నమ్మా, నా త్రోవ నేబోవుచుండగాను,
నను రవ్వ చేసిరమ్మా, నే నెంత భయపడి వస్తినమ్మా!
కొబ్బరి కుడకలనుచు, గోపికలు గొబ్బున పిలువబోవ,
కొబ్బరి కుడకలనుచు, గోపికలు గుబ్బలను చూపినారు!

\- - - - - - -

59. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

60. పౌర్ణమి రోజులందు, జలజాక్షు లందరూ కూడగొని,
చీరలటు తీసివేసి, గోపికలు జలకమాడుచు నుండగా!
తీసి వుంచిన చీరలు, కృష్ణుండు వేసె ఆ పొన్న మీద,
వేసియు వేణునాదం, వూదుచూ ఉండె నా మాధవుండు!

\- - - - - - -

61. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

62. జలకమ్ము చాలించిరి, గోపికలు మన చీరలేమాయెనే,
నమ్మరాదే కృష్ణుని, ఇకను ఈ చిన గొల్లవాని నెపుడూ!
ఎంతపని చేసెనమ్మా, ఓ చెలియ ఏమి ఆశ్చర్యమమ్మా!
వెదుకుచు కొందరుండి, నీళ్ళల్లో మునిగి యుండిరి కొందరు!

\- - - - - - -

63. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

64. అప్పుడు గోపికలలో, ఒక ఇంతి తా జూచి శ్రీకృష్ణుని,
రారె ఓ అమ్మలార! ఈ పొన్న మీదున్న శ్రీకృష్ణుని!
ఇవ్వరా మాచీరలు, ఓ కృష్ణ ఇవ్వరా మా రవికలు,
దండంబు పెట్టెదమురా,
కృష్ణయ్య దయయుంచి దయచేయరా!

\- - - - - - -

65. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

\- - - - - - -

66. అందరు ఒక చేతితో, దండమ్ము పెట్టగా చూచి తాను,
పొందుగా మీరందరు, దండంబు రెండు చేతుల పెట్టరె!
ఎంత పని వచ్చె ననుచు, గోపికలు మానభంగము నొందిరి,
వసుదేవ తనయునకును, దండంబు రెండు చేతుల పెట్టిరి!

- - - - - - -

67. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

- - - - - - -

68. పొందుగా వలువలన్నీ, కృష్ణుండు పేరు పేరున ఇచ్చెను,
నాయత్త తిట్టునేమో, యనుచు నొకరొకరితో వగచి రపుడు!
మా యాడుబిడ్డ యిపుడు కొట్టునో, నా బావ దండించునో,
నా మగడు బ్రతుకనీడు, ఓయమ్మ నేనేమి చేతునమ్మా!

- - - - - - -

69. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

- - - - - - -

70. కస్తూరి రంగ రంగా! నాయన్న కావేటి రంగ రంగా!
శ్రీరంగ రంగ రంగా! నినుబాసి నేనెట్లు మరచుందురా!

- - - - - - -

71. కంసుణ్ణి సంహరింప, సద్గురుడు అవతారమెత్తెనపుడు,
దేవకీ గర్భముననూ, కృష్ణావతారమై జన్మించెనూ

- - - = = = - - -

- - - ర్ - - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute